


T/AP/2024/0929/688/1180

# INB TIMES

తెలుగు దినపత్రిక Telugu Daily News Paper




ప్రచురణ: , తెలంగాణ | సంపుటి : 03 | సంచిక : 56 | ఎడిటర్ : జి.రాజేష్ | గురువారం 21 మే 2026 | పేజీలు : 6 | వెల రూ. 4.00

# దేశ ప్రగతి ఎంత ముఖ్యమో...
# ప్రజల ఆరోగ్యం అంతే ముఖ్యం

- పరిశ్రమలు ప్రభుత్వ నిబంధనలను పాటించాల్సిందే
- గ్రీన్ బెల్ట్ నిర్వహణ, శబ్ద కాలుష్య నియంత్రణ
- మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి
- కాలుష్యాన్ని నియంత్రించి గోస్తని నదిని కాపాడుదాం
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



అమరావతి, **ఐఎన్‌బిటైమ్స్**

దేశ పురోగతికి పరిశ్రమలు ఎంత అవసరమో... ప్రజల ఆరోగ్యం, పర్యావరణాన్ని కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతికల శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. కొన్ని పరిశ్రమలు కేవలం లాభాల కోసమే చూస్తూ నిబంధనలను పక్కనబెట్టి జనావాసాల మధ్య కాలుష్యాన్ని వెదజల్లడం సరికాదన్నారు. పరిశ్రమలు చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయాలని, శబ్ద కాలుష్య నియంత్రణపై సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు కచ్చితంగా పాటించాలని అన్నారు.

మిగతా 2లో




# ఇళ్ల ముంగిటకే హస్త కళారూపాలు

-హస్త కళాకారులకు 365 రోజుల ఉపాధే లక్ష్యం

-రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

# ఎండ తీవ్రత నేపథ్యంలో
# ప్రజలంతా అప్రమత్తం కావాలి

- కలెక్టర్లు తగు జాగ్రత్తలు తీసుకునేలా చూడా
- దిశానిర్దేశర చేయాలని సీఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు





హైదరాబాద్,**ఐఎన్‌బిటైమ్స్**

తీవ్రమైనవడ గాలులు, ఎండ తీవ్రతపైవాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలోప్రజలంతాఅప్రమత్తంగాఉండాలనిముఖ్యమంత్రిఎ.రేవంత్ రెడ్డి సూచించారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండ తీవ్రతఎక్కువగాఉండనున్నందున ఆయా జిల్లాల అధికారులు అవసరమైన జాగ్రత్తలుతీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు తగినసంఖ్యలో అందుబాటులో ఉంచాలని, తాగు నీరు, విద్యుత్ సరఫరాపైప్రత్యేకశ్రద్ధవహించాలని సీఎం ఆదేశించారు.



# రాష్ట్రంలో ఎరువుల అక్రమాలపై ఉక్కుపాదం

- ఎరువులను పక్కదారి పట్టిస్తే డీలర్ల లైసెన్సులు రద్దు, క్రిమినల్ కేసులు
- వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యంపైనా విచారణ
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు




# నేడు తమిళనాడు కేబినేట్ విస్తరణ

విజయ్ మంత్రివర్గంలోకి ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

59 ఏళ్ల తరవాత తమిళనాట అధికారంలోకి కాంగ్రెస్



# సనాతన ధర్మానికి-ఆధునిక ప్రపంచానికి
# వారధి ఆర్ట్ ఆఫ్ లివింగ్

- శ్రీశ్రీరవిశంకర్ గొప్ప మానవతావాది
- జాతి నిర్మాణంలో ఆయనది గొప్ప పాత్ర
- ఆర్ట్ ఆఫ్ లివింగ్ వార్షికోత్సవంలో చంద్రబాబు
- చంద్రబాబు దేశానికి ఐటీ మ్యాన్
- రవిశంకర్

బెంగుళూరు, **ఐఎన్‌బిటైమ్స్**

సనాతన ధర్మానికి- ఆధునిక ప్రపంచానికి వారధిగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. మానసిక ఒత్తిడిలేని సమాజం- ప్రపంచ శాంతి లక్ష్యంగా ఆ సంస్థ నాలుగు దశాబ్దాలుగా సేవలు అందిస్తోందని అన్నారు. బెంగుళూరులోని ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ 45వ వార్షికోత్సవానికి సీఎం హాజర య్యారు. రవిశంకర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. నాలుగు దశాబ్దాలుగా మానవాళి శ్రేయస్సు, శాంతి సౌఖ్యాల కోసం పనిచేస్తున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ వార్షికోత్సవంలో పాల్గొనటం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. రవిశంకర్ కేవలం ఆధ్యాత్మిక బోధనలతో పాటు శాంతి సామరస్యాలను చాటిచెప్పే ప్రపంచ మానవుడని ముఖ్యమంత్రి పేర్కొ న్నారు. హింస



లేని సమాజం, ఒత్తిడి లేని మనుషులు అనే లక్ష్యాన్ని సాధించాలని ఆయన దశా బ్దాలుగా మానవాళికి గొప్ప సేవ చేస్తున్నారని అన్నారు. యుద్ధాలతో శాంతికి దూరమైన సమాజాన్ని అనిశ్చితి నుంచి బయట పడేసేలా మానవత్వమే అత్యుత్తమ మార్గంగా ఆయన ఎంచుకున్నారని అన్నారు. ట్రాన్స్ ఫర్మేటివ్ పవర్,

మిగతా 2లో

# నేటి నుండి హాలిడే ఇన్ ఆంధ్రప్రదేశ్ ప్రారంభం

- టూరిజంలో ఏపీని అగ్రస్థానంలో నిలపాలి
- హాలిడే టూరిజంకు అధిక ప్రాధాన్యత
- ఏపీలో టూరిజంకు ఉజ్వల భవిష్యత్
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్



అమరావతి,**ఐఎన్‌బిటైమ్స్**

సొంత లాభం కొంత మానుకుని పొరుగువాడికి తోడుపడవోయ్ అన్న చందాన రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి స్టేక్ హోల్డర్స్ అందరూ సహకరించాలని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫి శాఖామంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. ఏపీ సచివాలయంలోని రెండవ బ్లాక్ లోని సమావేశమందిరంలో టూరిజం అభివృద్ధిపై మంత్రి కందుల దుర్గేష్ వర్చువల్ సమావేశంను బుధవారం నిర్వహించారు. ముందుగా హాలిడే ఇన్ ఆంధ్రప్రదేశ్ పోస్టర్ ను

- మిగతా 2లో

# ఉపాధి హామీ పనులు వేగవంతం చేయండి

- ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయమే పనులు ప్రారంభించాలి
- పంచాయతీరాజ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్



# సనాతన ధర్మానికి-ఆధునిక ప్రపంచానికి వారధి ఆర్ట్ ఆఫ్ లివింగ్

(మొదటి పేజి (తరువాయి)

డైలాగ్, ఇన్నర్ స్ట్రెంత్ వంటి విధానాల ద్వారా గ్రామాల నుంచి అంతర్జాతీయ సంస్థల వరకూ, కొలంబియా వంటి సంఘర్షణ ప్రాంతాలవరకూ చర్చల మార్గంలో మార్పులు తెచ్చారని స్పష్టం చేశారు. సామాన్య ప్రజలతో పాటు అంతర్జాతీయ సంస్థల విశ్వాసాన్ని గెలుచుకున్న ఆధ్యాత్మిక వేత్తగా రవిశంకర్ నిలిచారన్నారు.

**ఏపీలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సేవలు..**

45 ఏళ్ల క్రితం హ్యాపీ హ్యూమన్ బీయింగ్, స్ట్రెస్ ఫ్రీ సొసైటీ, బెటర్ వరల్డ్ అనే విజన్‌తో ప్రారంభమైన ఆర్ట్ ఆఫ్ లివింగ్ కోట్లాది మందికి ప్రేరణగా నిలిచిందని ముఖ్యమంత్రి అభినందించారు. సురక్షిత తాగునీరు, రివర్ రిజువనేషన్, మహిళా స్వయం సమృద్ధి, విలువలతో కూడిన విద్య వంటి రంగాల్లో ఈ సంస్థ అందిస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వంటి సాంకేతికతలు రోజువారీ జీవితంలో తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయని, భౌగోళిక రాజకీయ పరిస్థితులు సామాన్య ప్రజల జీవితాలను కూడా తీవ్ర ఒడిదుడుకులకు గురి చేస్తున్నాయని తెలిపారు. గ్యాస్, ఇంధనం వంటి వనరుల లభ్యత ప్రజలను ఒత్తిడికి గురి చేస్తోందని, ఈ నేపథ్యంలో ఒత్తిడిని ఎదుర్కొని సమర్థంగా జీవించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇటువంటి సమయంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ వంటి సంస్థలు మానవాళికి అత్యుత్తమ సేవలు అందించాలని ఆయన కోరారు. కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామి వెలసిన నేల ఆంధ్రప్రదేశ్ లో శ్రీశైలం, అహోబిలం, అన్నవరం, సింహాచలం వంటి ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలను కలిగి ఉందని, ఈ ఆధ్యాత్మికతను మరింత విస్తృతం చేసేలా అభివృద్ధి ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. మరోవైపు దేశానికి ఐటీ మ్యాన్ గా చంద్రబాబు సేవలకు కొలమానం లేదని, ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ చూసినా ఐటీ నిపుణులుగా తెలుగు ప్రజలు కనిపిస్తారని అన్నారు. హైదరాబాద్ ను ప్రపంచ ఐటీ మేటి నగరంగా ఎదగటంలో సీఎం చంద్రబాబు పాత్ర కీలకమని రవిశంకర్ వ్యాఖ్యానించారు.

**ఆర్థిక ప్రగతి-ఆనందకరమైన జీవనం..**

అభివృద్ధి అంటే కేవలం ఆర్థిక ప్రగతి, సాంకేతికత మాత్రమే కాదని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రతి పౌరుడూ శాంతి సౌఖ్యాలు, ఆనందంతో జీవించాలన్నది తన లక్ష్యమని ఆయన తెలిపారు. ఎంత అభివృద్ధి సాధించినా ప్రజల్లో శాంతి సౌఖ్యాలు రావాలంటే ఆధ్యాత్మికత అత్యవసరమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్



వంటి సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లో విస్తృతంగా పనిచేయాలని సీఎం కోరారు. అందుకే పీ4 వంటి కార్యక్రమాలు చేపట్టి, స్వర్ణాంధ్ర 2047 విజన్‌ను అమలు చేస్తున్నారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ నిర్మాణమే తన సంకల్పమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అనంతరం రవిశంకర్ ఆధ్వర్యంలో కొద్దిసేపు ధ్యాన ప్రక్రియలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గోవా సీఎం ప్రమోద్ సావంత్, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, బీహార్ రాష్ట్రాల మంత్రులు, మాజీ కేంద్ర మంత్రి సురేష్ ప్రభు తదితరులు హాజరయ్యారు.

# ఇళ్ల ముంగిటకే హస్త కళారూపాలు

అమరావతి, లేపాక్షి షో రూమ్ లను అభివృద్ధి చేయడంతో పాటు ఈ కామర్స్, సోషల్ మీడియా వేదికగా కళారూపాలను నేరుగా వినియోగదారుల ఇళ్లకే డోర్ డెలివరీ చేయనున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. హస్త కళాకారులకు 365 రోజుల పాటు ఉపాధి కల్పనే కూటమి లక్ష్యమని స్పష్టం చేశారు. లేపాక్షి షోరూమ్ లు, హస్తకళా రూపాల విక్రయాలపై తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ హస్తక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏపీహెచ్డీసీ) అధికారులతో బుధవారం మంత్రి సవిత సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి ఎండీ విశ్వ, ఇతర అధికారులు పాల్గొని, రాష్ట్రంలో నూతన లేపాక్షి షో రూమ్ ల ఏర్పాటుతో పాటు ప్రస్తుతమున్న షో రూమ్ లను వినియోగదారులకు ఆకట్టుకునేలా అభివృద్ధి చేసే అంశాలపై మంత్రి సవితకు వివరించారు. మరమ్మతులు పూర్తిచేసుకున్న ఢిల్లీ, కాకినాడ లేపాక్షి షో రూమ్ లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ మరమ్మతులు పూర్తి చేసుకున్న లేపాక్షి షో రూమ్ లను త్వరగా వినియోగంలోకి తీసుకురావాలన్నారు. రాజమండ్రి ఎయిర్ పోర్టులో నూతన లేపాక్షి షో రూమ్ ఏర్పాటుకు కేంద్ర విమానయాన శాఖ అంగీకారం తెలిపిందని, త్వరగా ఆ షో రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని లేపాక్షి షో రూమ్ లను నూతన హంగులతో వినియోగదారులకు ఆకట్టుకునేలా అభివృద్ధి చేయాలన్నారు. ఈ కామర్స్ ద్వారా హస్త కళారూపాల అమ్మకాలను పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. సోషల్ మీడియా వేదికను హస్త కళారూపాల విక్రయాలకు అవకాశంగా వాడుకోవాలన్నారు. నేరుగా వినియోగదారుల ఇళ్లకే కళారూపాలను డోర్ డెలివరీ చేసేలా ఈ కామర్స్ వేదికలను వినియోగించుకోవాలన్నారు. ఇప్పటికే ఆప్కో షో రూమ్ ల ద్వారా చేనేత వస్త్రాలను డోర్ డెలివరీ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఉన్న హస్త కళాకారులకు ఏడాది పాటు ఉపాధి కల్పించాలన్నదే సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా హస్త కళారూపాల అమ్మకాలు పెంచేలా అధికారులు ప్రణాళికలు అమలుచేయాలని మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హస్తక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఎరువుల అక్రమాలపై ఉక్కుపాదం

అమరావతి, రాష్ట్రంలో రైతులకు అందాల్సిన ఎరువులను అక్రమంగా పక్కదారి పట్టించడం, వ్యవసాయేతర అవసరాలకు వినియోగించడం, బ్లాక్ మార్కెట్, అక్రమ నిల్వలు, ఇతర ప్రాంతాలకు తరలింపు వంటి వ్యవహారాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. రైతుల ప్రయోజనాలను దెబ్బతీసే ఎలాంటి చర్యలనైనా ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణిస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతులకు సరైన సమయంలో నాణ్యమైన ఎరువులు అందకుండా కొరత సృష్టించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని మంత్రి ఘాటుగా హెచ్చరించారు. ఎరువులను అక్రమంగా నిల్వ చేయడం, ఇతర రాష్ట్రాలకు తరలించడం, పరిశ్రమలకు మళ్లించడం, అధిక ధరలకు విక్రయించడం వంటి చర్యలకు పాల్పడే డీలర్లు, మధ్యవర్తులు, బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎరువుల డీలర్లు, గోదాములు, రవాణా కేంద్రాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని వ్యవసాయ శాఖ కమిషనర్ మంజీర్ జిలానీకి మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్, అనధికార విక్రయాలు, పరిశ్రమలకు, ఇతర అవసరాలకు ఎరువుల మళ్లింపుపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. 2026-27 సంవత్సరంలో మే 4వ తేదీ నుండి ఇప్పటివరకు వ్యవసాయ శాఖ అమలు విభాగం చేపట్టిన కఠిన చర్యలను మంత్రి వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘించిన ఎరువుల డీలర్లకు 182 షోకాజ్ నోటీసులు జారీ చేశారు, 80 ఎరువుల లైసెన్సులను సస్పెండ్ చేశారు, 1 ఎరువుల లైసెన్సును రద్దు చేశారు, సెక్షన్ 6-ఎ కింద 1 కేసు నమోదు చేశారు, రూ.707 లక్షల విలువైన 3372 మెట్రిక్ టన్నుల ఎరువులను నిర్బంధించారు, రూ.5 లక్షల విలువైన 2 మెట్రిక్ టన్నుల ఎరువులను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.


# ఉపాధి హామీ పనులు వేగవంతం చేయండి

హైదరాబాద్,మే20:ఉపాధి హామీ పథకం కింద వేజ్ కంపోనెంట్, మెటీరియల్ కంపోనెంట్ పనులను వేగవంతం చేయాలని, అన్ని పనులను వెంటనే గ్రౌండింగ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్ అధికారులను ఆదేశించారు. ఈ పథకం జూన్ 30 వరకు కొనసాగుతుందని, జూలై 1 నుంచి కొత్తగా వీబీజీ రామ్‌జీ పథకం అమల్లోకి రానుందని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి పంచాయతీరాజ్ / గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్, సీఈఓ దివ్యతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, గ్రామీణాభివృద్ధి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నరేగా పనులు, చేయూత పెన్షన్ సర్వే పురోగతిని సమీక్షించారు. ప్రస్తుతం రోజుకు 15 లక్షల మంది కార్మికులు నరేగా పనుల్లో పాల్గొంటుండగా, వెంటనే ఆ సంఖ్యను 20 లక్షలకు పెంచాలని సూచించారు. ప్రతి రోజు పనుల కోసం ముందురోజే కార్మికుల సమీకరణ చేపట్టాలని, పనులు గ్రామ హాబిటేషన్ పరిధిలోనే ఉండేలా చూడాలని తెలిపారు. ఎండ తీవ్రతల దృష్ట్యా ఉదయం 5.30 గంటలకే పనులు ప్రారంభించి, ప్రధాన పనులను ఉదయం 10.30 గంటలలోపు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాబోయే 40 రోజుల పాటు ఎంపీడీవోలు పూర్తిగా నరేగా పనులపైనే దృష్టి సారించి పనులను వేగవంతంగా అమలు చేయాలని సూచించారు. అసైన్డ్ భూముల్లో కూడా ఫామ్‌పాండ్‌ల నిర్మాణ పనులను చేపట్టి రైతులకు ఉపయోగకరంగా మలచాలని పేర్కొన్నారు. ప్రతి రోజు ఉదయం వేళల్లో జిల్లా కలెక్టర్లు స్వయంగా ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల పురోగతిని పర్యవేక్షించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రి సుమారు 8 వేల మహిళా గ్రామ సంఘ భవనాలకు శంకుస్థాపనలు చేయనున్న నేపథ్యంలో రాబోయే 40 రోజుల్లో ఎక్కువ సంఖ్యలో భవన నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనాలు, పాఠశాలల ప్రహరీ గోడలు, మహిళా సంఘాల భవనాలు వంటి నిర్మాణాలను నరేగా కింద ప్రణాళిక చేయవచ్చని తెలిపారు. గ్రామాల్లో సీసీ డ్రెయిన్‌ల శుభ్రత పనులను నిరంతరం చేపట్టి పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల బ్యాంకు లింకేజి రుణాల రికవరీపై దివ్య మాట్లాడుతూ ఎన్‌పీఏలను జీరోకి తీసుకురావడంలో జిల్లాలు ముందుండాలని తెలిపారు.

# దేశ ప్రగతి ఎంత ముఖ్యమో... ప్రజల ఆరోగ్యం అంతే ముఖ్యం

మతపరమైన, సాంస్కృతిక కార్యక్రమాల పేరిట ఇతరుల ప్రశాంతతకు భంగం కలిగించే హక్కు ఎవరికీ లేదని అన్నారు. కాలుష్య నియంత్రణ మండలి కేవలం నివేదికలకే పరిమితం కాకుండా నిబంధనలు ఉల్లంఘించే పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బుధవారం మంగళగిరి క్యాంపు కార్యాలయంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సమావేశమయ్యారు.
ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ కొన్ని ప్రాంతాల్లో జనావాసాలకు అత్యంత సమీపంలో మైనింగ్ కోసం పేలుళ్లు చేయడం వల్ల తీవ్ర ఆరోగ్య సమస్యలకు గురవుతున్నామని, పేలుళ్లు దాటికి ఇళ్లకు బీటలు వారి ఆర్థికంగా నష్టపోతున్నామని బాధితుల నుంచి ఫిర్యాదు వస్తున్నాయి. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ విధించిన పర్యావరణ ప్రమాణాలను అన్ని మైనింగ్ సంస్థలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. మండలి తనిఖీ ప్రక్రియ ప్రజలకు అర్థం కాకుండా ఒక బ్రహ్మ పదార్థంలాగా మారిపోయింది. దీంతో క్షేత్ర స్థాయిలో కాలుష్య సమస్యలు పరిష్కారం కావడం లేదు. అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లినప్పుడు బాధితులను కూడా తనిఖీ కమిటీలో భాగస్వామ్యం చేస్తే తనిఖీలు పారదర్శకంగా జరగడంతోపాటు బాధితులకు న్యాయం జరుగుతుంది. శబ్ద కాలుష్యం నియంత్రణలో సుప్రీం కోర్టు ఉత్తర్వులు, కేంద్ర పర్యావరణ నియంత్రణ మండలి నిబంధనలు పరిశ్రమలు, సంస్థలు, ప్రార్థనా మందిరాలు కచ్చితంగా పాటించాలి. ఇండస్ట్రియల్, కమర్షియల్, రెసిడెన్షియల్, సెన్సిటివ్ జోన్లలో నిర్దేశిత డెసిబెల్ పరిమితులను కచ్చితంగా పాటించాలి. ప్రార్థనా మందిరాలైనా జోన్ల వారీగా నిర్దేశించిన శబ్ద పరిమితులను తప్పనిసరిగా పాటించాల్సిందే. ఇందులో ఎవరికీ మినహాయింపులు లేవు.
నెల్లూరు జిల్లాలో కొన్ని పరిశ్రమలు వైట్ కేటగిరి కింద రిజిస్టర్ అయి, నిబంధనలకు విరుద్ధంగా దుర్వాసన, కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయని ఫిర్యాదులు వస్తున్నాయి. బయటకు అస్సలు కాలుష్యం కలిగించని పరిశ్రమలు అని చెప్పుకుంటూ ఆర్గానిక్ వేస్ట్, రసాయన వ్యర్థాలను బయటకు వదులుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని బాధితులు చెబుతున్నారు. దీనిపై విచారణ జరిపి పరిశ్రమల నుంచి దుర్వాసన రాకుండా చర్యలు తీసుకోవాలి. అలాగే సాంకేతికతను వాడి దుర్వాసన తగ్గించే పద్ధతులను పాటించేలా చేయాలి.

# ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తం కావాలి




ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మొదలు జిల్లా ఆసుపత్రులవరకువైద్యారోగ్య సిబ్బంది అప్రమత్తంగాఉండాలని, వడదెబ్బతో ఎవరైనా ఆసుపత్రుల్లో చేరితే తగిన వైద్య సహాయంఅందించాలని సీఎం ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. సాధ్యమైనంత వరకు మధ్యాహ్నం ప్రయాణాలు చేయకుండా ఉండాలని సీఎం సూచించారు. ఆయా జిల్లాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ కలెక్టర్లకు దిశానిర్దేశర చేయాలని రాష్ట్ర ప్రభుత్వప్రధానకార్యదర్శిరామకృష్ణారావును సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# నేటి నుండి హాలిడే ఇన్ ఆంధ్రప్రదేశ్ ప్రారంభం

మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖాధికారులు
లాంచనంగా ప్రారంభించారు. ఈ సంరద్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ యుద్ధ వాతావరణ నేపథ్యంలో ప్రధానమంత్రి మోదీ పిలుపులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశంలో రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని పరుగులు పెట్టించడానికి పర్యాటక శాఖ పలు కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రంలో పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రతి ఒక్కరూ తమ సహకారాన్ని అందించాలని మంత్రి తెలిపారు. డెస్టింగ్ వెడ్డింగ్ లను మన రాష్ట్రంలోనే నిర్వహించుకోవాలని సూచించారు. దీంతో విదేశీమారక నిల్వల ను కాపాడుకోవచ్చన్నారు. మన రాష్ట్రంలో గండికోట, అరకు వ్యాలీ, వైజాగ్, కోనసీమ ఇలా ఎన్నో ప్రకృతి అందాలతో అలరారే ప్రాంతాలు ఉన్నాయని గుర్తుచేశారు. ప్రజలను చైతన్యవంతం చేసి పర్యాటక రంగానికి ఊతమిచ్చేందుకు హాలిడే ఇన్ ఆంధ్రప్రదేశ్ అనే కార్యక్రమంను ఏడాది పాటు నిర్వహించనున్నామన్నారు. దీంతో ఆయా ప్రాంతాలు పర్యాటకంగా అభివృద్ధి చెందటంతో పాటు స్థానిక యువతకు ఉపాధి, హోటళ్లు, స్టే హోమ్ లు, రవాణా రంగాల వారికి అధిక ఆదాయం లభిస్తుందని వివరించారు. పర్యాటకులకు అద్భుతమైన జ్ఞాపకంగా మిగిల్చే విధంగా రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను తీర్చిదిద్దుతామన్నారు. ఎయిర్ పోర్ట్ టూ ఎయిర్ పోర్ట్ ప్యాకేజీలు కూడా పర్యాటకులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. పర్యాటకంగా ఏపీ నిలస్తుందనటానికి నిదర్శనమే ఈ ఏడాది టూరిజం ప్రోమోషన్ సిటిగా అవార్డు అందుకోనున్నామని, వచ్చే నెల 4న ఈ అవార్డు అందుకోనున్నామని, ఇది గర్వకారణమని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, ఏపీటీడీసీ ఇన్ చార్జి ఎండీ పద్మావతి, డిప్యూటీ సీఈవో శ్రీనివాసరావు, ఈడీ శేషగిరిరావు, స్టేక్ హోల్డర్స్ పాల్గొన్నారు.

# నేడు తమిళనాడు కేబినేట్ విస్తరణ

చెన్నై,మే20:దాదాపు 59 సంవత్సరాల సుదీర్ఘ విరామం తరువాత కాంగ్రెస్ పార్టీ తమిళనాడు మంత్రివర్గంలోకి అడుగుపెడుతోంది. ముఖ్యమంత్రి విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం గురువారం నాడు మంత్రివర్గ విస్తరణ సిద్ధమవుతోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజేష్ కుమార్, పి.విశ్వనాథన్ లు క్యాబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలియజేశారు. 'ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆమోదంతో పార్టీ ఎమ్మెల్యేలు అడ్వకేట్ రాజేష్ కుమార్, పి.విశ్వనాథ్‌లు విజయ్ సారథ్యంలోని తమిళనాడు క్యాబినెట్‌లో మంత్రులుగా గురువారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇది
మాకు ఒక చారిత్రక సందర్భం. 59 ఏళ్ల సుదీర్ఘ విరామం తరువాత కాంగ్రెస్ పార్టీ తమిళనాడు క్యాబినెట్‌లో చేరుతోంది. ప్రభుత్వంలో చేరుతున్న మా ఎమ్మెల్యేలు ఇద్దరికీ అభినందనలు. తమిళనాడు ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చి, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ నిర్దేశిరచిన సంక్షేమ, ప్రజానుకూల ప్రభుత్వ విజన్‌ను సాకారం చేస్తారని ఆశిస్తున్నాం' అని ఆ పోస్టులో కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా ద్రవిడ పార్టీలకు జూనియర్ భాగస్వామిగా ఉంటూ వచ్చింది. సుదీర్ఘ కాలంగా డీఎంకేతో పొత్తు సాగించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వంలో భాగస్వామ్యం కాకుండా పరోక్షంగా మద్దతు కొనసాగిస్తూ వచ్చింది. ఇటీవల ఎన్నికల అనంతర రాజకీయ పరిణామాల నేపథ్యంలో డీఎంకే పార్టీతో పొత్తుకు ఉద్వాసన చెప్పి విజయ్ టీవీకే ప్రభుత్వం ఏర్పాటు కోసం ఆ పార్టీతో జతకట్టింది.తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు గాను టీవీకే 118 స్థానాల్లో గెలిచి ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు 10 సీట్లు తగ్గడంతో పొత్తులకు తెరతీసింది. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ఐయూఎంఎల్, వీసీకేలు విజయ్‌కు మద్దతు ప్రకటించడంతో విజయ్ ముఖ్యమంత్రిగా మే 10న ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు మరో తొమ్మిది మంది క్యాబినెట్‌లో చేరారు.

# యువత తల్లిదండ్రులను దైవంలా భావిస్తే .. ఉన్నత శిఖరాలకు వెళతారు..

. మీూా మాధవరం కృష్ణారావు

ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, మే 20 బుధవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో... కూకట్పల్లి నియోజకవర్గ విద్యార్థి విభాగం వారితో సమీక్షా సమావేశం నిర్వహించారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత నేడు అన్ని రంగాల్లో రాణిస్తూ తల్లి తండ్రులకు పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకు రావాలని...అలాగే రాజకీయ రంగంలో కూడా ఉన్నత స్థానానికి వెళ్లాలంటే క్రమశిక్షణ... చేసే పనిలో నిబద్ధత ఉంటే కచ్చితంగా జీవితంలో ముందుకు వెళ్తామని...అందుకు ఉదాహరణ ఎంతోమంది గొప్ప నాయకులు ఉన్నారని... తాను కూడా ఒక కార్మికుడు గా జీవితాన్ని ప్రారంభించాను అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు...దీ=ూ పార్టీ యువతకు ప్రధాన ప్రాధాన్యత ఇస్తుందని భవిష్యత్తులో ఉన్నత స్థాయి చేరుకోవడానికి కేసీఆర్ గారు, కేటీఆర్ ఎప్పుడు అండగా ఉంటారని అన్నారు.. రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రానికి వచ్చినప్పుడు వేల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని.. కానీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉద్యోగులను, యువతను పట్టించుకున్న పాపాన పోవడం లేదని ఆవేదన వ్యక్తం





చేశారు..అలాగే ూ×= పేరుతో తొలగిస్తున్న ఓట్లతో అప్రమత్తంగా ఉండాలని అన్నారు... కూకట్పల్లి నియోజక ̆వర్గంలో జూనియర్ కాలేజీ , స్కూల్స్ అభివృద్ధి చేసుకున్నాం అని ..సొంత నిధులతో నియోజ ̆వర్గం లో ప్రభుత్వ పాఠశాలలో చదివే 11వేల మంది విద్యార్థులకు ఉచితంగా బ్యాగ్,పుస్తకాలు తో కూడిన కిట్లు అందించామని గుర్తు చేశారు.... నేడు మారుతున్న సాంకేతిక అభివృద్ధినీ యువత అందిపుచ్చుకోవాలని... తల్లిదండ్రులన దైవంలా భావించి వారి మాట వినాలని..అన్నారు...ఈ నెల 25వ తేదీన కేటీఆర్ అధ్యక్షతన జరుగు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమావేశానికి హాజరు అయ్యి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమంలోనియోజకవర్గ బి ఆర్ యస్ పార్టీ కో ఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్ పి. బాబూరావు, మైనారిటీ అధ్యక్షుడు గౌసిద్దీన్, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, సురేష్ యాదవ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు జన్ను సాయి శ్రీనివాస్, యస్ సి సెల్ అధ్యక్షుడు బొట్టు విష్ణు, యూత్ నాయకులు చైతన్య యాదవ్, అశ్వంత్, అభిలాష్ రావు, పవన్, రావెల్, మోజెస్, రూబెన్ సంతోష్ యాదవ్,ఉదయ్, నూర్, మోయిజ్ టి ఆర్ యస్ వి నాయకులు అక్షయ్, రాజు దుర్గాప్రసాద్, త్రినాథ్ సోషల్ మీడియా వారియర్స్ పుచ్చకాయల కిరణ్ కుమార్ రెడ్డి, వేణు, అహ్మద్, యోగిరాజ్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులు ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, మే 20శ్రీ వాసవి కన్యకపరమేశ్వరి ట్రస్ట్, కె.పి.హెచ్.బి కాలనీ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం ప్రారంభోత్సవ కార్యక్ర ̆మం ఘనంగా జరిగింది. ఈ కార్యక్ర ూనికి ట్రస్ట్ వ్యవస్థాపకులు కుమార స్వామి ఆహ్వానం మేరకు కూకట్ పల్లి నియో జకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా ఎదగడానికి ఇటువంటి ఉచిత శిక్షణ శిబిరాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "సమర్థ్" పథకం ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తూ ఉపాధి అవకాశాలు పెంపొందిస్తున్నదని పేర్కొన్నారు. కుట్టు శిక్షణ ద్వారా మహిళలు తమ కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవడంతో పాటు స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగవచ్చని అన్నారు.అనంతరం శిబిరంలో శిక్షణ పొందిన మహిళలు తయారు చేసిన వివిధ రకాల దుస్తులను వడ్డేపల్లి రాజేశ్వరరావు పరిశీలించి వారి ప్రతిభ, నైపుణ్యాన్ని అభినందించారు.శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేసి ప్రోత్సహించారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో స్వావలంబన సాధించాలని ఆకాంక్షించారు.అలాగే సమాజ సేవా కార్యక్రమాల్లో నిరంతరం ముందుండే శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, ట్రస్ట్ సభ్యులు, మహిళలు, డివిజన్ సీనియర్ బిజెపి నాయకులు రఘురాం, వినోద్ గౌడ్, సూరిబాబు, ప్రేమ్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లాలో తీవ్ర విషాదం

జగిత్యాల,మే20 జగిత్యాల జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మేడిపల్లి మండలం కొండాపూర్‌లో ముగ్గురు చిన్నారులు ప్రమాదవశాత్తూ మృతిచెందారు. శివగంగా ఆలయ కోనేరులో పడి ప్రాణాలు కోల్పోయారు. మృతిచెందిన చిన్నారులను మన్విత్ (11), మనస్వి (9), షార్విండ్ (7)గా గుర్తించారు. ఈరోజు (బుధవారం) మధ్యాహ్న సమయంలో సరదాగా ఆడుకునేందుకు ఆలయం వద్దకు వెళ్లిన చిన్నారులు.. అనంతరం ఈత కొట్టేందుకు కోనేరులో దిగారు. అయితే ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయారు. కాపాడాలంటూ కేకలు వేశారు. కొద్దిసేపటి తర్వాత ప్రమాదాన్ని గమనించిన స్థానికులు కోనేరులో నుంచి వారిని బయటకు తీశారు. ముగ్గురినీ హుటాహుటిన జగిత్యాల ప్రభుత్వ క్రిటికల్ కేర్ ఆస్పత్రికి తరలించారు. వారిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. భారతి-భూషణం దంపతుల పిల్లలు మన్విత్, మనస్వి కాగా.. భార్గవి-శేఖర్ కుమారుడు షార్విండ్. చిన్నారుల మృతితో బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. మరోవైపు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ తప్పనిసరి

హైదరాబాద్,మే20 రాష్ట్రంలో పాఠశాలలు, విద్యాసంస్థలు జూన్‌లో పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు రవాణా శాఖ అధికారులు వెల్లడించారు. విద్యార్థులను రవాణా చేసే అన్ని విద్యాసంస్థల బస్సులు , ఇతర వాహనాలు తప్పనిసరిగా ఫిట్‌నెస్ సర్టిఫికేట్ కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ఫిట్‌నెస్ లేని వాహనాలు, అధిక సంఖ్యలో విద్యార్థులను ఎక్కించుకొని నడుపుతున్న వాహనాలు, భద్రతా ప్రమాణాలు పాటించని వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నేటి నుంచి సరస్వతి అంత్యపుష్కరాలు

**ఏర్పాట్లు పూర్తి చేశామన్న మంత్రి సురేఖ**



వరంగల్,మే20 సరస్వతి అంత్య పుష్కరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. ఈ పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు. బుధవారం వరంగల్ లోని భద్రకాళి అమ్మవారి ఆలయంలో కంచి పీఠాధిపతి విజయేంద్రస్వామితో కలిసి కొండ సురేఖ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాల యం బయట మంత్రి కొండా సురేఖ విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంత్య పుష్కరాలకు రూ. 200 కోట్లకు పైగా నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని వివరించారు. రోజుకు ఒక స్వామీజీ స్నానంతో ఈ పుష్కరాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ పుష్కరాలు జరిగే ఈ పది రోజులు.. 10 మంది పీఠాధిపతులు వస్తారని వివరించారు. కాళేశ్వరంలో జరిగే ఈ సరస్వతి పుష్కరాల్లో ప్రతి రోజు సాయంత్రం గోదావరి హారతి ఇస్తారని చెప్పారు. లాగే ఈ పుష్కరాల సందర్భంగా పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశామని కొండా సురేఖ వివరించారు. ఈ పుష్కరాల సందర్భంగా భక్తులకు పెద్ద ఎత్తున సేవలందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని బాసర నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని భద్రాచలం వరకు దేవాలయాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. గురువారం నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని త్రివేణి సంగమం వద్ద సరస్వతి నది అంత్య పుష్కరాలు ప్రారంభం కానున్నాయి. మే 21 నుంచి జూన్ 1వ తేదీ వరకు మొత్తం 12 రోజుల పాటు ఈ అంత్య పుష్కరాలు జరుగనున్నాయి.

## సెప్టెంబర్ 12,13 తేదీల్లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం

**పుతిన్, చైనా అధినేత షీ జిన్‌పింగ్ హాజరయ్యే అవకాశం**



న్యూఢిల్లీ,మే20 భారత్‌లో ఈ ఏడాది సెప్టెంబర్ 12,13 తేదీల్లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం జరగనున్నది. దీనికి రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధినేత షీ జిన్‌పింగ్ హాజరుకానున్నట్లు తెలుస్తోంది. న్యూఢిల్లీ వేదికగా జరగనున్న ఈ సమావే శాలకు పుతిన్ హాజరవుతారని దక్షిణాఫ్రి కాలోని రష్యా ఎంబసీ ధ్రువీకరించినట్టు స్థానిక మీడియాలో కథనాలు వచ్చాయి. జిన్‌పింగ్ కూడా ఈ సమావేశాలకు హాజరయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలుస్తోంది. అయితే, చైనా అధికారికంగా ఇంకా ఎలాంటి ప్రకటనా విడుదల చేయలేదు. జిన్‌పింగ్ భారత పర్యటనపై ఇప్పటికే అంతర్జాతీయంగా ఆసక్తి నెలకొంది.

2019లో జిన్‌పింగ్ భారత్‌లో పర్యటించారు. ఆ తరువాత 2020లో గాల్వాన్ లోయలో ఇరు దేశాల మధ్య తలెత్తిన ఘర్షణలు, 2022లో తవాంగ్ బోర్డర్ వద్ద ఉద్రికత్తల కారణంగా కొంతకాలం పాటు పరిస్థితులు గంభీరంగా మారాయి. ఆ తరువాత రష్యాలో కజాన్ వేదికగా జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో మోదీ, జిన్‌పింగ్‌లు సమావేశమయ్యారు. భౌగోళిక రాజకీయాలు, ఇరాన్ యుద్ధం విషయంలో బ్రిక్స్ కూటమిలో భేదాభిప్రాయాలు నెలకొన్నాయన్న వార్తల నడుమ తాజా సమావేశాలకు రష్యా, చైనా అధినేతలు హాజరుకానున్నారు. ఇటీవల జరిగిన బ్రిక్స్ విదేశాంగ శాఖ మంత్రులు, ప్రతినిధుల సమావేశంలో భేదాభిప్రాయాల కారణంగా దేశాల సంయుక్త ప్రకటన ఏదీ వెలువడలేదు.

## ట్రంప్ దూకుడుకు సెనెట్ కళ్లెం

**యుద్ధ అధికారాలను పరిమితం చేస్తూ తీర్మానం**



వాషింగ్టన్,మే20 అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇరాన్‌పై ఆయన దూకుడు ప్రవర్తనకు అమెరికా సెనెట్ కళ్లెం వేసింది. అధ్యక్షుడి యుద్ధ అధికారాలను పరిమితం చేసే తీర్మానానికి తాజాగా ఆమోదం లభించింది. ఫిబ్రవరి చివరిలో ఇజ్రాయెల్‌తో కలిసి ట్రంప్ ఇరాన్ పై యుద్ధానికి దిగారు. యుద్ధంపై ట్రంప్ అధికారాలను పరిమితం చేసేందుకు డెమోక్రట్లు అనేకసార్లు సెనెట్‌లో ఓటింగ్ నిర్వహించారు. అయితే, వారి తీర్మానాలకు తగినంత ఓటింగ్ లభించలేదు. డెమోక్రటిక్ సెనెటర్ టిమ్ కెయిన్ తాజాగా మరోసారి సెనెట్ ముందుకు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. యుద్ధ ప్రకటన, సైనిక చర్యకు కాంగ్రెస్ నుంచి స్పష్టమైన ఆమోదం లభిస్తే తప్ప.. ఇరాన్ లోపల లేదా దానికి వ్యతిరేకంగా జరిగే ఘర్షణల్లో యూఎస్ దళాలు పాల్గొనకూడదని అందులో తెలిపారు. దీనికి 50 మంది అనుకూలంగా.. 47 మంది వ్యతిరేకంగా ఓట్లు వేశారు. ఈ తీర్మానం ఆమోదంలో నలుగురు రిపబ్లికన్ సభ్యులు కూడా మద్దతుగా ఓటు వేయడం గమనార్హం. కాగా.. ఈ బిల్లు ఆమోదానికి సంబంధించి త్వరలో తుది ఓటింగ్ జరగనుంది. ఇది చట్టంగా మారితే.. కాంగ్రెస్ అధికారికంగా సైనిక దాడి కొనసాగించడానికి అనుమతి ఇచ్చేవరకు ట్రంప్ ఇరాన్‌పై ఎలాంటి దాడులకు దిగకూడదు. ఓటింగ్ సందర్భంగా డెమోక్రటిక్ సెనెట్ చక్ షుమర్ మాట్లాడుతూ.. యుద్ధానికి సంబంధించిన నిర్ణయాలపై కాంగ్రెస్ తిరిగి పర్యవేక్షణ చేపట్టాలన్నారు. 'ఈ అధ్యక్షుడు నిండుగా తూటాలున్న తుపాకీతో ఆడుకుంటున్న చిన్నపిల్లాడిలా ఉన్నాడు' అని వ్యాఖ్యానించారు. అమెరికా- ఇరాన్ మధ్య శాంతి ఒప్పందానికి సంబంధించిన చర్చలు కొనసాగుతోన్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## జనగణనలో కులగణనకు సుప్రీం ఓకే

**వ్యతిరేకిస్తూ వచ్చిన పిటిషన్లు తిరస్కరణ**

న్యూఢిల్లీ,మే20: కులగణనపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. జనగణనలో కులాల లెక్కింపునకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం అనుమతి ఇచ్చింది. కులగణనను వ్యతిరేకిస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ధర్మాసనం కొట్టివేసింది. ఈ మేరకు బుధవారం జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించారు. సంక్షేమ పథకాల అమలుకు కులగణన తప్పనిసరి అని స్పష్టం చేసింది. కుల గణన ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని పేర్కొంది. ఈ అంశంలో కోర్టుల జోక్యం ఉండదని స్పష్టం చేసింది. జన గణన.. కుల ప్రాతిపదికన జరగాలా వద్దా అనేది విధానపరమైన నిర్ణయమని పేర్కొంది. వెనుకబడిన తరగతికి చెందిన వారు ఎంతమంది ఉన్నారో ప్రభుత్వం తెలుసుకోవాల్సి ఉందని ఈ ధర్మాసనం వ్యాఖ్యానించింది. నగణన నుంచి కులగణనను మినహాయించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఈ సందర్భంగా ధర్మాసనం తిరస్కరించింది. ఈ అంశం ప్రభుత్వ విధాన పరిధిలోకి వస్తుందని వివరించింది. అందులో న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేవని తెలిపింది. ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జయమల్యా బాగ్చి, విపుల్ పంచోలీతో కూడిన ధర్మాసనం విచారించింది.

## టిడిపి మహానాడులో 19 తీర్మానాలు

**- తెలంగాణకు సంబంధించి రెండు తీర్మానాలు**

**-తీర్మానాల కమిటీ సభ్యుడు సోమిరెడ్డి వెల్లడి**



అమరావతి,మే20: రెండు రోజుల పాటు నిర్వహించే మహానాడులో మొత్తం 19 తీర్మానాలు ప్రవేశపెట్టాలని తీర్మానాల కమిటీ నిర్ణయించిందని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. వీటిలో తెలంగాణకు సంబంధించి రెండు తీర్మానాలు ఉంటాయన్నారు. తొలిసారిగా అండమాన్‌కు సంబంధించి ఒక తీర్మానం మహానాడులో ప్రవేశపెట్టనున్నట్లు పేర్కొన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మహానాడు తీర్మానాల కమిటీ సమావేశం ముగిసింది. ఈ సమావేశానికి తీర్మానాల కమిటీ సభ్యుడు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహా పలువురు సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలను తీసుకున్నట్లు సోమిరెడ్డి తెలిపారు. ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్.. టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన తర్వాత తొలిసారి నిర్వహిస్తున్న మహానాడు కావడంతో పార్టీ శ్రేణులకు ప్రతిష్టాత్మకంగా మారిందని అన్నారు. ఈ మేరకు మిగతావి ఏపీకి సంబంధించిన తీర్మానాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ పార్టీపై విమర్శలు గుప్పించారు సోమిరెడ్డి. గత రెండేళ్లుగా ఏపీలో పౌరులందరూ స్వేచ్ఛగా జీవిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. విధ్వంసానికి మారుపేరుగా గొడ్డలి పార్టీ మారిందని సోమిరెడ్డి మండిపడ్డారు. రెండేళ్లుగా ఏపీ సాధించిన పెట్టుబడులు గతంలో ఎప్పుడూ రాలేదని కొనియాడారు. సీఎం చంద్రబాబు బ్రాండ్, లోకేశ్ కృషి, పవన్ తోడ్పాటు, కేంద్రం మద్దతుతో ఎన్నడూ లేని విధంగా పెట్టుబడులు సాధించామని పేర్కొన్నారు. నెల్లూరులో మహానాడు నిర్వహించలేకపోయామనే బాధ ఉన్నప్పటికీ.. పొదుపు చర్యల కోసం హైబ్రిడ్ విధానం తప్పలేదని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు.

# డ్రాగన్‌లో ఎన్టీఆర్ పేరు..లూగర్







అగ్ర దర్శకుడు ప్రశాంత్ నీల్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'డ్రాగన్' ఫస్ట్ గ్లింప్స్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా విడుదలై సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఈ చిత్రానికి 'డ్రాగన్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. అయితే ఈ గ్లింప్స్‌లో అందరి దృష్టిని ఆకర్షించిన ప్రధాన అంశం ఏంటంటే.. ఎన్టీఆర్ క్యారెక్టర్ పేరు 'లూగర్'. ప్రశాంత్ నీల్ తన సినిమాల్లో హీరోల పేర్లను చాలా పవర్‌ఫుల్‌గా డిజైన్ చేస్తాడన్న సంగతి తెలిసిందే. కేజీఎఫ్ లో 'రాకీ', సలార్ లో 'దేవా' అలాగే ఈ సినిమాలో ఎన్టీఆర్ పాత్రకు 'లూగర్' అనే వెరైటీ పేరు పెట్టడం వెనుక ఒక బలమైన కారణం ఉన్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై చిత్రబృందం స్పందించకపోగా.. 'లూగర్' అనే పదానికి గూగుల్, వీకిపిడియాలో ఒక అర్థం కనిపిస్తుంది. అది ఏంటి అనేది చూసుకుంటే. 'లూగర్' అనేది ఒక క్లాసిక్ జర్మన్ పిస్టల్ (తుపాకీ) పేరు అని తెలుస్తుంది. వరల్డ్ వార్ సమయంలో జర్మనీ సైన్యం ఉపయోగించిన ఈ లూగర్ పిస్టల్.. అత్యంత ఖచ్చితమైన లక్ష్యానికి, ప్రాణాంతకమైన వేగానికి, క్రూరత్వానికి మారుపేరని సమాచారం. సినిమాలో ఎన్టీఆర్ పాత్ర కేవలం ఒక సాధారణ మనిషిలా కాకుండా, ఒక లోడెడ్ గన్‌లా.. శత్రువులను వేటాడే ఒక ప్రాణాంతక ఆయుధంలా ఉండబోతోంది. అందుకే ప్రశాంత్ నీల్ ఈ పేరును ఎంచుకున్నట్లు సమాచారం. ఈ సినిమాలో ఎన్టీఆర్ 'ఆఫ్ఘన్ ట్రేడింగ్ కంపెనీ'కి చెందిన 'అసాసిన్-ఇన్-చీఫ్' ప్రధాన షార్ప్ షూటర్గా కనిపిస్తున్నారు. 1967 కాలానికి చెందిన అంతర్జాతీయ ఓపియం (నల్లమందు) వ్యాపారం, స్మగ్లింగ్ మాఫియా నేపథ్యంలో ఈ పీరియడ్ యాక్షన్ డ్రామా తెరకెక్కుతోంది.

# తారక్‌కు అభినందనల వెల్లువ





మే20న ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో సందడి నెలకొంది. ఇప్పటికే ఎన్నో రోజుల ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ.. ప్రశాంత్‌నీల్ 'డ్రాగన్' గ్లింప్స్‌తో ఫుల్ ట్రీట్ ఇచ్చారు. మరోవైపు ఎన్టీఆర్- త్రివిక్రమ్ కాంబోలో రానున్న 'గాడ్ ఆఫ్ వార్'గా ప్రచారంలో ఉన్న సినిమాకు సంబంధించి నాగవంశీ అప్‌డేట్ ఇచ్చారు. త్వరలోనే షూటింగ్ సెట్‌లో కలుద్దామంటూ ఆయన విషెస్ చెప్పారు. దీంతో ఈ సినిమా చిత్రీకరణ త్వరలోనే ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఇక అభిమానులు, సెలబ్రిటీలు తారక్‌కు శుభాకాంక్షలు చెబుతూ ఫొటోలు పంచుకుంటున్నారు.

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు. ఒక గొప్ప వారసత్వాన్ని నిలబెట్టుకోవడం అంత సులభం కాదు. కానీ మీరు దానిని ఎంతో గౌరవంతో, వినయంతో, అసాధారణమైన ప్రతిభతో ముందుకు తీసుకెళ్తున్నారు. మీ వ్యక్తిత్వం ఎంత గొప్పదో చెప్పడానికి అదే నిదర్శనం. 'డ్రాగన్' గ్లింప్స్ అద్భుతమైన మాస్ విందులా ఉంది. మీరు ఇలాగే కోట్ల మంది హృదయాల్లో ఉంటూ బాక్సాఫీస్‌ను ఒక నిజమైన బాద్‌షాగా ఏలాలని కోరుకుంటున్నాన అంటూ శ్రీను వైట్ల పోస్ట్ చేశారు. హ్యాపీ బర్త్‌డే డియర్ తారక్. హద్దులు దాటి కీర్తిని సొంతం చేసుకున్న ఓ శక్తి ఇప్పుడు మరో గొప్ప ప్రపంచంతో మీ ముందుకు వస్తోంది. డ్రాగన్ గ్లింప్స్ అదిరిపోయింది అంటూ గోపీచంద్ మలినేని శుభాకాంక్షలు తెలిపారు. నాకెంతో ఇష్టమైన వ్యక్తి. నేను అభిమానించే నా హీరో ఎన్టీఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు. లవ్ యూ కన్నా.. అంటూ నటి ఖుష్బూ విషెష్ చెప్పారు. హ్యాపీ బర్త్‌డే తారక్. నువ్వు ఆనందంగా ఉండాలని ఎన్నో మధురమైన జ్ఞాపకాలను సొంతం చేసుకోవాలని కోరుకుంటున్నా. డ్రాగన్ గ్లింప్స్ అద్భుతంగా ఉంది అంటూ నారా రోహిత్ ఆనందం పంచుకున్నారు. పవర్‌హౌస్, నా రావణ.. తారక్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు. మీరు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాను. 'డ్రాగన్' గ్లింప్స్ చాలా బాగుంది. మీ డ్యాషింగ్ లుక్ నాకు బాగా నచ్చింది. కచ్చితంగా చాలా పెద్ద హిట్ అవుతుందని బాబీ శుభాకాంక్షలు తెలిపారు.



# దురంధర్-2పై హైకోర్టులో వ్యాజ్యం




బాక్సాఫీసు వద్ద రికార్డు సృష్టించిన 'ధురంధర్ 2' కు ఇప్పుడు ఓ చిక్కు ఎదురైంది. ఈ సినిమాలో సాయుధ దళాల కార్యకలాపాల వివరాలను బహిర్గతం చేశారని, దీనివల్ల దేశ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందంటూ దిల్లీ హైకోర్టులో పిల్ దాఖలైంది. సశస్త్ర సీమా బల్ లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న దీపక్ కుమార్ ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. దీనిపై బుధవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం..

ఆ సినిమా కల్పిత కథ కావచ్చుని, కానీ భద్రతాదళ సిబ్బంది లేవనెత్తిన ఆందోళనలనూ విస్మరించలేమని వ్యాఖ్యానించింది. ఈ ఆరోపణలపై విచారణ జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ని ఆదేశించింది. ఈ సినిమా స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన సంగతి తెలిసిందే. రణ్‌వీర్ సింగ్ హీరోగా దర్శకుడు ఆదిత్యధర్ తెరకెక్కించిన ఈ చిత్రం మార్చిలో విడుదలై, రూ.1800 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. విదేశాల్లో ఇప్పటికే 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ మూవీ.. భారత్‌లో జూన్ 5 నుంచి ఓటీటీ 'జియో హాట్‌స్టార్'లో స్ట్రీమింగ్ కానుంది. జూన్ 4న రాత్రి 7గంటలకు డిజిటల్ ప్రీమియర్ ఉండనుంది.

# ఫోటోగ్రాఫర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సల్మాన్ ఖాన్

ముంబై: బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్‌సహనాన్ని కోల్పోయారు. ఫోటోగ్రాఫర్లపై ఆయన తీవ్ర ఆగ్రహన్ని వ్యక్తం చేశారు. అరవై ఏళ్లు వచ్చాయని, కానీ తాను పోరాటం చేయడం మరవలేదన్నారు. మంగళవారం రాత్రి సల్మాన్ ఖాన్ హిందూజా ఆస్పత్రికి వెళ్లారు. అయితే ఆ సమయంలో కొందరు ఫోటోగ్రాఫర్లు ఆయన్ను వెంబడించారు. భాయ్ భాయ్ అంటూ ఫాలో అయ్యారు. ఆస్పత్రి నుంచి బయటకు వస్తున్న సమయంలోనూ అతని కోసం ఎదురు చూశారు. దీంతో సల్మాన్ తీవ్ర ఆగ్రహానికి లోనయ్యారు. సల్మాన్ ఓ దశలో తన కారు నుంచి బయటకు వచ్చిన ఫోటోగ్రాఫర్లకు వార్నింగ్ ఇచ్చారు. దీంతో వాళ్లు సారీ చెప్పినట్లు తెలిసింది. ఈ ఘటనకు చెందిన వీడియోలు కూడా వైరల్ అయ్యాయి.

అయితే హిందూజా ఆస్పత్రిలో ఎవర్నీ కలిసేందుకు సల్మాన్ వెళ్లారన్నది తెలియదు. కానీ ఇవాళ ఉదయం సల్మాన్ తన ఆవేదనను వ్యక్తం చేశారు. ఇన్‌స్టాగ్రామ్‌లో వరుసగా పోస్టులు పెట్టారు. తన ప్రైవసీలోకి దూసుకొస్తున్న ఫోటోగ్రాఫర్లను తప్పుపట్టారు. తాను బాధలో ఉన్నప్పుడు ఆస్పత్రి వద్ద ప్రెస్ ఆ సందర్భాన్ని ఎంజాయ్ చేస్తున్నట్లు గమనిస్తే తాను సహించబోనన్నారు.




# ఓటిటిలోకి సతీ లీలావతి




మెగా కోడలు లావణ్య త్రిపాఠి కొణిదెల వివాహం తర్వాత వెండితెరపై నటించిన సరికొత్త రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రం సతీ లీలావతి. మలయాళ నటుడు దేవ్ మోహన్ హీరోగా, 'భీమిలి కబడ్డీ జట్టు'వంటి చిత్రాల ఫేమ్ డైరెక్టర్ తాతినేని సత్య దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మే 8న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైంది. అయితే బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను మెప్పించలేకపోవడంతో, థియేట్రికల్ రన్ చాలా త్వరగానే ముగిసిపోయింది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ఎవరూ ఊహించని విధంగా కేవలం 12 రోజుల వ్యవధిలోనే ఈ సినిమాను ఓటీటీ వేదికగా డిజిటల్ స్ట్రీమింగ్‌లోకి తీసుకువచ్చింది. మెగా ఫ్యామిలీకి చెందిన ఒక నటి నటించిన సినిమా ఇంత తక్కువ సమయంలో ఓటీటీ బాట పట్టడం టాలీవుడ్‌లో ఇదే మొదటిసారి కావడం విశేషం. ప్రముఖ డిజిటల్ ఎ÷-లాట్‌ఫామ్‌లు 'సన్ నెక్ట్స్' తో పాటు జియో హాట్‌స్టార్‌లు ఈ చిత్ర డిజిటల్ హక్కులను సొంతం చేసుకోగా, మే 20 నుంచే తెలుగుతో పాటు తమిళ భాషల్లోనూ ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే కథలో లీలావతి (లావణ్య త్రిపాఠి) ఒక స్టార్ డైరెక్టర్. చిన్నతనం నుంచి తల్లిదండ్రుల గొడవల వల్ల కొన్ని మానసిక భయాలతో పెరుగుతున్న ఆమెకు సైకాలజిస్ట్ రామ్ సేతు (దేవ్ మోహన్) అండగా నిలబడి ఆ భయాల నుండి బయటపడేస్తాడు. ఈ క్రమంలోనే ఇద్దరూ ప్రేమలో పడి పెళ్లి చేసుకుంటారు. అయితే పె÷-ళ్లైన మూడేళ్ల తర్వాత, తాను వేరే అమ్మాయి (మడోన్నా సెబాస్టియన్)తో ప్రేమలో ఉన్నానని, తనకు విడాకులు కావాలని రామ్ సేతు భార్యను కోరతాడు. దీంతో షాక్‌కు గురైన లీలావతి భర్తను ఇంట్లోనే బంధిస్తుంది. ఆ తర్వాత వారి జీవితాలు ఎలాంటి మలుపులు తిరిగాయి,